## క్లుప్తంగా

### నేడు చెరువులకు నీటి విడుదల

కలసపాడు: మండలంలోని దూలంవారిపల్లె వద్ద రూ.16 కోట్లతో చేపట్టిన లిఫ్ట్‌ఇరిగేషన్ పనులు పూర్తయ్యాయి. గురువారం ఉదయం 9 గంటలకు ఎంపీ వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ప్రారంభించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

### స్థలం కేటాయింపులో పురోగతి

మైదుకూరు: కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నాఫెడ్‌కు స్థలం కేటాయించే విషయంలో పురోగతి జరిగిందని బీజేపీ మాజీ జాతీయ కార్యవర్గసభ్యుడు బీపీ ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాఫెడ్‌కు స్థలం కేటాయించాలని కోరుతూ రెవెన్యూ శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ నుంచి రాష్ట్ర మంత్రి మండలికి అభ్యర్థన వెళ్లిందని తెలిపారు. స్థలం కేటాయింపునకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆమోదం తెలపాలన్నారు. స్థలం కేటాయింపు అనంతరం ఎన్నికల కోడ్ రావడం ఆలస్యమైతే నాఫెడ్ కార్యాలయం నిర్మాణానికి శంకుస్థాపన జరుగుతుందన్నారు.

### లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

మైదుకూరు: లైసెన్స్ లేకుండా ఎవరైనా వాహనాలను నడిపితే వారిపై చర్యలు తప్పవని మైదుకూరు డీఎస్పీ వెంకటేశులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు నిబంధనల మేరకు వాహనాలను నడపాలని పేర్కొన్నారు. ట్రాక్టర్లు, ఆటోలకు సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేసి పాటలను పెట్టరాదని హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. వాహనానికి రిజిస్ట్రేషన్, వాహనదారుడికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూదం, మట్కా, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### 'ఇన్‌స్పైర్' జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి

చాపాడు: చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఇన్‌స్పైర్ కాంపిటీషన్‌లో స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి ఎం.జేష్ట సాయి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు చైర్మన్ వి.జయచంద్రారెడ్డి తెలిపారు. త్వరలో ఢిల్లీలో జరుగనున్న జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో విద్యార్థి పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ లోహిత్ రెడ్డి, ప్రిన్సిపాల్ రవీంద్ర అభినందించారు.

### బ్ర.మఠం హుండీ ఆదాయం రూ. 18.94 లక్షలు



హుండీలను లెక్కిస్తున్న భక్తులు

బ్రహ్మంగారిమఠం: శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో బుధవారం మహాశివరాత్రి స్వామి కళ్యాణ మహోత్సవాలో భక్తులు సమర్పించుకున్న కానుకలను లెక్కించగా రూ 18,94,584 నగదు. వెండి 495 గ్రాములు, బగారం 9 గ్రాములు వచ్చినట్లు మేనేజర్ ఈశ్వరాచారి ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం ఆవరణంలోని హుండీల లెక్కించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఏసీ శంకర్ బాలాజీ, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న పీడీ శ్రీలక్ష్మి

ప్రొద్దుటూరు: జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శ్రీ లక్ష్మి బుధవారం పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల జాబితాతో ఉదయం 10 గంటలకు నేరుగా పీడీ అర్బన్ ప్రాజెక్టు కార్యాలయానికి వచ్చారు. సీడీపీఓ హైమావతితో కలిసి శ్రీకాళహస్తయ్య వీధి, సున్నం బట్టీ వీధి, సూపర్ బజార్‌రోడ్డు ఎన్జీఓ కాలనీ, వాస్తు కాంప్లెక్స్, స్కావెంజర్స్ కాలనీ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఎన్జీఓ హోంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, లోటు పాట్లపై సూచనలు ఇచ్చారు.

### న్యాయశాఖ సిబ్బందికి శిక్షణ

కడప అర్బన్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయసేవాసదన్‌లో ఐ ఆర్ ఏ డి/ ఈడిఏఆర్ ఎన్ఐసీ జిల్లా రోల్ అవుట్ మేనేజర్ సయ్యద్ ఖలీల్ చేతుల మీదుగా 'ఇ వివరణాత్మక ప్రమాద నివేదిక' అనే అంశంపై న్యాయశాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రమాదాలు, వాహనాల వివరాలు, ఆస్తి నష్టం, రవాణా, రోడ్డు వివరాలు, ఎనాలసిస్ ఆఫ్ డేటా మొదలైన అంశాలను వివరించారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అర్హత టీడీపీకి లేదు

- టీడీపీ నాయకులను సూటిగా ప్రశ్నించిన ఎమ్మెల్యే రాచమల్లు
- ఎన్నికల ప్రచారం చేసిన ఎమ్మెల్యే దంపతులు



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి దంపతులు

ప్రొద్దుటూరు: ఎన్నికల్లో పోటీ చేయడానికి టీడీపీకున్న అర్హత ఏంటని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రశ్నించారు. మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కౌన్సిలర్ బాలాజీ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం చేశారు. గడపగడపకూ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు టీడీపీ నాయకులు ఈ నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగనన్న ప్రభుత్వంలో 35వ వార్డుకు సంబంధించి రూ.23 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామన్నారు. రూ.కోటి 10 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాయకత్వంలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించామని, పేదలు చదువుకునేందుకు అమ్మ ఒడి పథకం ద్వారా నిధులు మంజూరు చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో దూసుకెళుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దాడిని తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పోటీకి వస్తున్నాయని ఎద్దేవాచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పోరెడ్డి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి స్నూకర్ భాస్కర్ పాల్గొన్నారు.

**గీతాంజలి మృతికి కారణమైన వారిని శిక్షించాలి**

ప్రొద్దుటూరు: టీడీపీ, జనసేన పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియా వికృత చేష్టలకు బలైన గీతాంజలి మృతికి కారణమైన వారిపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి డిమాండ్ చేశారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ తెనాలి పట్టణానికి చెందిన గీతాంజలి జగనన్న ప్రభుత్వంలో పొందిన లబ్ధిని బాహాటంగా తెలిపిందన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన సోషల్ మీడియా వ్యక్తులు అసభ్యకరంగా ఆమెపై ట్రోల్ చేశారన్నారు. సున్నితమైన మనస్తత్వంగల గీతాంజలి సమస్యను భర్తకు కూడా చెప్పకుండా రైలు కింద పడి మరణించిందని తెలిపారు. త్వరలో తాను కూడా గీతాంజలి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళతానని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీదేవి, కౌన్సిలర్ బాలాజీ పాల్గొన్నారు.

**అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ**

స్థానిక 21వ వార్డులో బుధవారం రూ.47లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణానికి రాచమల్లు శివప్రసాదరెడ్డి భూమి పూజ చేశారు. పట్టణంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు పాతకోట మునిరెడ్డి, ఆయిల్ మిల్ ఖాజా, ఎంపీపీ శేఖర్ యాదవ్, 21వ వార్డు ఇన్‌చార్జి చైతన్యరెడ్డి, టీటీడీ బోర్డు మాజీ మెంబర్ మారుతి ప్రసాద్, ఎంపీటీసీ సుభాష్ చంద్రబోస్, మున్సిపల్ డీఈ దస్తగిరి, కాంట్రాక్టర్ సందీప్ పాల్గొన్నారు.

### పోషకాహారంతో ఆరోగ్యం పదిలం



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ సావిత్రమ్మ

చాపాడు: గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్న పిల్లలు పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ అన్నారు. పోషణ పఖ్వాడ-2024 పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని సీతారామాపురం అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సీడీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మూడేళ్లలోపు పిల్లల పెరుగుదలకు బాలామృతం అందిస్తోందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు నిత్యం ఆకుకూరలు, కూరగాయలు, పోషక విలువలు కలిగిన పప్పుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందే సేవలను ప్రజలకు తెలియజేసేందుకు సమావేశాలను నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాం.. ఆదరించండి

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



ఆర్బీకే సెంటర్‌ను ప్రారంభిస్తున్న రఘురామిరెడ్డి

బ్రహ్మంగారిమఠం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగేందుకు మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి కోరారు. ఐదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. బుధవారం మండలంలో పలు గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, హెల్త్ సెంటర్లు ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ సచివాలయ వ్యవస్థను, సంక్షేమ పథకాలు అందించేందుకు వలంటరీ వ్యవస్థను తీసుకొచ్చారని కొనియాడారు. మండలంలో 14 గ్రామ సచివాలయాలు ఉండగా ఇప్పటికే 10 సచివాలయాలు ప్రారంభించామని తెలిపారు. మండలంలో పలు గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. బీజేపీని విమర్శించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు తిరిగి వారి కాళ్లు పట్టుకొని పొత్తు పెట్టుకోవడం సిగ్గుచేటని ఎద్దేవాచేశారు. మరింత అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎంను చేయాలని కోరారు. అంతకు ముందుగా పలుగురాళ్లపల్లెలో చర్చికి ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసారు. గొడ్లవీడు గ్రామంలో ఆర్బీకే, హెల్త్‌సెంటర్, సోమిరెడ్డిపల్లె1లో గ్రామ సచివాలయం, ఆర్బీకే సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి, ఎంపీపీ సి.వీరనారయణరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రత్నకుమార్‌యాదవ్, పలుగురాళ్లపల్లె సర్పంచ్ సోమిరెడ్డిపల్లె మార్తమ్మ, ఎంపీటీసీ లలితమ్మ, ఉపసర్పంచ్ బసిరెడ్డి దుగ్గిరెడ్డి, గొడ్లవీడు సర్పంచ్ చెన్నకృష్ణారెడ్డి, ఎంపిటీసీలు మనోహరాచారి, ఈశ్వర్‌రెడ్డి, నాయకులు సిద్దారెడ్డి, సుబ్బరాజు, బండి సుబ్బయ్య, జోగయ్య పాల్గొన్నారు.

**పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే**

దువ్వూరు: మండలంలోని చల్లబసాయపల్లె గ్రామంలో ఎస్ఆర్-1 డ్యాం వద్ద నిర్మించిన పార్కును బుధవారం ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రారంభించారు. పార్కు నిర్మాణానికి కృషి చేసిన సంగన లక్ష్మిరెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం పార్కులో ఏర్పాటు చేసిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగ కమిటీల ఎంపిక

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా ఎస్సీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి విభాగ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వివరాలు..

**ఎస్సీ విభాగం** : జిల్లా అధ్యక్షులుగా చెప్పలి వినోద్‌కుమార్ (కడప), ప్రధాన కార్యదర్శులుగా బక్కా నాగరాజు (కడప), డి.డేనియల్ బాబు (పులివెందుల), దేవిక్ (జమ్మలమడుగు), రవికుమార్ (మైదుకూరు), పి.భాస్కర్ (కమలాపురం), కె.బా బు (బద్వేలు), సెక్రటరీలుగా ఎస్.డేవిడ్, ఎ.నాగేంద్ర (కడప), చంటి (ప్రొద్దుటూరు), ఎస్.రాజ, పి.హరి ప్రసాద్, యోహాన్ (పులివెందుల), సింగరయ్య, రవిప్రకాశ్ (జమ్మలమడుగు), శ్రీ కాంత్ (మైదుకూరు) సుబ్బన్న, పి.భాస్కర్, కరుణాకరన్ (కమలాపురం), జి.ప్రతాప్ (బద్వేలు)తోపాటు మరో 20 మందిని జాయింట్ సెక్రటరీలుగా నియమించారు.

**బీసీ విభాగం** : జిల్లా అధ్యక్షులుగా బంగారు నాగయ్య యాదవ్ (కడప), ఉపాధ్యక్షులుగా జి.మధుసూదన్‌రావు (కడప), ప్రధాన కార్యదర్శులుగా డి.గుర్రయ్య (బద్వేలు), వెంకట రమణ (కడ ప), టి.నిత్యపూజయ్య (కమలాపురం), రమణయ్య (మై దుకూరు), టి.బాలయ్య, వై.నాగశేఖర్, వి.సూర్యనారాయణ (జమ్మలమడుగు), శేషయ్య గౌడ్, మాధవ ఆచారి, కొండయ్య, చంద్రమౌళి (పులివెందుల)బి.నాగరాజు (ప్రొద్దుటూరు)తోపా టు 16 మంది సెక్రటరీలుగా, 16 మంది జాయింట్ సెక్రటరీలుగా, 22 మంది సభ్యులుగా నియమించారు.

**మైనార్టీ విభాగం** : జిల్లా అధ్యక్షులుగా సయ్యద్ చాంద్‌బాష (కడప), ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇస్మాయిల్‌బాష, షేక్ మౌలాన బాష (కడప), ప్రధాన కార్యదర్శులుగా మహబూబ్‌బాష (బద్వేలు), షేక్షావలీ (కమలాపురం), ఫయాజ్‌బాష (జ మ్మలమడుగు), ఖలందర్ (పులివెందుల), సయ్యద్ జమాల్ (ప్రొద్దుటూరు), అతావుల్లా (మైదుకూరు), సయ్యద్ న్యామతుల్లా (కడప)తోపాటు 14 మంది సెక్రటరీలుగా, 18 మంది జాయింట్ సెక్రటరీలుగా, ఐదుగురు సభ్యులను నియమించారు.

**విద్యార్థి విభాగం** : జిల్లా అధ్యక్షులుగా టి.గురుసాయి దత్త (కడప), ఉపాధ్యక్షులుగా సాయి నారాయణరెడ్డి (బద్వేలు), శ్రీకాంత్‌రెడ్డి (జమ్మలమడు గు), ప్రధాన కార్యదర్శులుగా వి.కార్తీక్, టి.శివగంగాధర్‌రెడ్డి (కడప), రాజకుళ్లాయప్ప (పులివెందుల), సాయికుమార్ రెడ్డి (కమలాపురం), కార్యదర్శులుగా జయాకర్, షేక్ అబ్దుల్ ఖాదర్ (జమ్మలమడుగు), ప్రవీణ్, పి.ధీరజ్ గణేష్ (కడప), రుద్రసేనారెడ్డి (జమ్మలమడుగు), కోశాధికారిగా వై.రాఘవేంద్రారెడ్డి (పులివెందుల)తో పాటు 18 మంది సభ్యులను నియమించారు.

# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



ప్రచారం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్: రాష్ట్రంలో కులం, మతం, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి, సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ జి.సుందర్‌రామిరెడ్డి కోరారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజాదీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరిస్తూ ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యేగా డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఏనాడు పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేసి పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ప్రచారం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డిలవాలని కోరారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ చైర్మన్ మాధవ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, అట్లూరు సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు దుద్దుకూరు సత్యనారాయణ, చెన్నయ్య, చెవుల వెంకటేశ్వర్లు, చెన్నకృష్ణారెడ్డి, బుజ్జి, రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటసుబ్బయ్య, వెంకటసుబ్బారెడ్డి, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

### ఆకతాయిలను కట్టడి చేయండి

ప్రొద్దుటూరు: స్థానిక మైదుకూరు రోడ్డులోని శ్రీకొట్టి చిన్న వెంకటసుబ్బయ్య పాఠశాల ఆవరణలో కొంత మంది ఆకతాయిలు విద్యార్థులను వేధిస్తున్నారని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సాయినాథరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు డేవిడ్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి వెళ్లేటప్పుడు ఆకతాయిలు వేధిస్తున్నారని చెప్పారు. అసభ్య పదజాలంతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను దూషిస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు ఆకతాయిల ఆగడాలను కట్టడి చేయాలని కోరారు.



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డేవిడ్ రాజ్

# వేడుకగా గ్రాడ్యుయేషన్ డే



గోల్డ్‌మెడల్స్, పట్టాలు అందుకుంటున్న విద్యార్థినులు

వైవీయూ : కడప నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) 2వ గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నిర్వహించిన ఈ వేడుకలకు అతిథులుగా విచ్చేసిన వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్, వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్యలకు కళాశాల ఎన్‌సీసీ కేడెట్స్ నుంచి గౌరవ వందనం లభించింది. ముఖ్యఅతిథి వైవీ యూ వీసీ ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థిదశ ఎంతో కీలకమైనదన్నారు. హార్డ్‌వర్క్‌కు ప్రత్యామ్నాయం లేదని సూచించారు. గౌరవ అతిథి డాక్టర్ పోలా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు కంఫర్ట్‌జోన్ విడిచి కొత్త ప్రాంతాలు, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. వేమల సలీంబాషా మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి గురించి వివరించారు. అనంతరం వైస్ చాన్సలర్ పట్టాలు పొందిన విద్యార్థులందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 2018-21 విద్యాసంవత్సరం, 2019-22 విద్యాసంవత్సరాల్లో డిగ్రీ పూర్తి చేసుకున్న 316 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రదానం చేశారు. వివిధ సబ్జెక్టుల్లో ప్రథములుగా నిలిచిన 30 మంది ప్రతిభావంతులకు గోల్డ్‌మెడల్స్‌ను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న కిరణ్ కుమార్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీపీ

రాజుపాళెం: గాదెగూడూరు గ్రామంలో దర్గా కాంపౌండ్ వాల్ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోదరుడు రాచమల్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పోలా వరలక్ష్మి, ఎంపీపీ సలోమి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలా వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కాకరూరు వెంకటేశ్వరరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలోనే గ్రామంలో అభివృద్ధి పనులు జరిగాయని, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సొంత నిధులు రూ.10 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నట్లు చెప్పారు.

**ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి**

వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కిరణ్ కుమార్‌రెడ్డి ఓటర్లను కోరారు. గాదెగూడూరులో కిరణ్ కుమార్‌రెడ్డితో పాటు ఆయన కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి, ఎంపీపీ, సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రమణారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెల్లాల దేవస్థానాల చైర్మన్ జగదీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# ఆదర్శంగా వలంటీర్ వ్యవస్థ

ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరెడ్డి

పోరుమామిళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన గ్రామ వలంటీర్ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ కొనియాడారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పోరుమామిళ్ల, కలసపాడు, బి. కోడూరు, కాశినాయన మండలాల వలంటీర్ల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ వలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సేవలందిస్తున్నారని ప్రశంసించారు. వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. నాగార్జునరెడ్డి మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న వస్తేనే వలంటీర్ వ్యవస్థ, సంక్షేమ పథకాల అమలు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కల్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, సింగల్‌విండో అధ్యక్షులు వెంగళరెడ్డి, వైస్ ఎంపీపీ బాషా, మాజీ జెడ్పీటీసీ శారదమ్మ, మాజీ ఎంపీపీ ఈశ్వరమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

**మాట నిలబెట్టుకున్న జగనన్న**

ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తానని హామీ ఇచ్చిన జగనన్న ఆ హామీని నిలబెట్టుకున్నారని గోవిందరెడ్డి, సుధ కొనియాడారు. బుధవారం స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో పోరుమామిళ్ల, బి. కోడూరు మండలాల వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో వారు మాట్లాడారు. డ్వాక్రా మహిళలకు నాలుగు దఫాల్లో రుణమాఫీ, సున్నా వడ్డీ పథకం అమలు, జగనన్న చేయూత కింద అర్హత కలిగిన ప్రతి మహిళకు 4 ఏళ్లలో రూ.75 వేలు జమ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, ఏపీడీ సుబ్బారెడ్డి, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

**ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి**

గోపవరం: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ సుధ కోరారు. బుధవారం సాయంత్రం పెద్దగోపవరం, ఎస్సీ, ఎస్టీకాలనీల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హతే ప్రామాణికంగా సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే అర్హులకు అందజేస్తున్నారని తెలిపారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, సర్పంచ్ వెంకటలక్షుమ్మ, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు హరికృష్ణారెడ్డి, తోడేటి వెంకటసుబ్బయ్య, రవీంద్ర, కె.సుధాకర్‌రెడ్డి, పుల్లయ్యనాయుడు, ఉప సర్పంచ్ సుబ్బయ్య పాల్గొన్నారు.

**తాగునీటి పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్నగోపవరం, ఎస్సీ, ఎస్టీకాలనీలు, పెద్ద గోపవరం గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి పథకాలను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. ఇటీవల గోపవరంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో స్థానికులు తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే తాగునీటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని అధికారులను, స్థానిక నాయకులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు ఎమ్మెల్యే గ్రాంట్, జనరల్ ఫండ్ ద్వారా రూ.11.25 లక్షలతో తాగునీటి పథకాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్‌రెడ్డి, రవీంద్ర, ఉప సర్పంచ్ సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ విజయకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ పాల్గొన్నారు.

**ఇంటింటి ప్రచారం**

జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, యువనేత డీసీ ఆదిత్యరెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం సర్పంచ్‌లు కె.రమణారెడ్డి, రవిప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. ఎంపీగా అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా డాక్టర్ సుధను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నేత గిరిప్రణీత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాలిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జయన్న, సత్యనారాయణ, అల్లూరిరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**నేడు సచివాలయాన్ని ప్రారంభించనున్న ఎంపీ**

కాశినాయన: మండలంలోని కొండ్రాజుపల్లె గ్రామ సచివాలయాన్ని గురువారం ఉదయం 10 గంటలకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కడప పార్లమెంటరీ అధ్యక్షులు కె.సురేష్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు ప్రారంభిస్తారని వైఎస్సార్‌సీపీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త ఎస్.విశ్వనాథరెడ్డి తెలిపారు.

# ఆత్మవిశ్వాసంతో అద్భుత విజయాలు



పరీక్షా సామాగ్రి అందజేస్తున్న ఉపాధ్యాయులు

బద్వేలు అర్బన్: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో వేసే ప్రతి అడుగుతో అద్భుత విజయాలు సాధించవచ్చని చిన్నకేశంపల్లె జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎం.ఉమాకాంత్ పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రణాళికబద్ధంగా అభ్యసించాలని కోరారు. అనంతరం పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు మాదనవిజయకుమార్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు ఎ.వి.రమణయ్య, ఆర్.రామసుబ్బయ్య, ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, పెంచలయ్య, సుబ్బారావు, సుబ్బరాయుడు, వరలక్ష్మి, రామ్మోహన్, గౌస్‌బాష, గంగయ్య, సురేష్‌రవికుమార్, విద్యాకమిటీ చైర్మన్ గోపమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

కలసపాడు: విద్యార్థులు పట్టుదలతో చదివితే దేనినైనా సాధించవచ్చని సెయింట్ ఆంటోనీస్ ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం స్థానిక సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ చిత్తాబాలిరెడ్డి, వారి సతీమణి జయమ్మ, ప్రధానోపాధ్యాయురాలు చిత్తాప్రభావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.